

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 10 జులై, 2025 | 8 పేజీలు

మామిడి రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి:సంక్షోభంలో ఉన్న మామిడి రైతుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయడానికి మామిడి నష్ట బాధిత ప్రాంతాల్లో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటించి వాస్తవాలు గ్రహించి రైతులకు న్యాయం చేయాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డ బుధవారం ఆయన ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కిమ్ ద్వారా కర్నాటక తోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా వర్తింపచేసి మామిడి కాయలకు కిట్వల్ 1616 చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏపి ప్రభుత్వ పెద్దలు పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు చేసే మంచి పనులను పోల్చి ఆదర్శంగా తీసుకొని ప్రతి మండల కేంద్రములో ప్రభుత్వ ఆధ్వర్యంలో వెంటనే కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నష్టాలు కష్టాల పాలైన మామిడి రైతులకు ప్రోత్సాహకాలు ఇచ్చి వారి ప్రాణాలు కాపాడాలని, మామిడి తోటలు కొట్టి వేయకుండా కాపాడి, ప్రకృతి సమ తుల్యతకు, పర్యావరణ పరిరక్షణకి దోహదపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మోడీ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తాం

ఐక్య కార్మిక రైతు వ్యవసాయ సంఘాలు హెచ్చరిక

విశాలాంధ్ర-కడప రూరల్ : సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కడప నగరంలోని స్థానిక సిఎస్ఐ చర్చి దగ్గర నుండి పెద్ద ఎత్తున ర్యాలీ ప్రారంభమై కోటిరెడ్డి సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, సెవెన్ రోడ్స్, గోకుల్ సర్కిల్, ఒకటవ గాంధీ సర్కిల్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, మీదుగా సెవెన్ రోడ్స్ దగ్గర సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు బండి.రామలింగారెడ్డి.యుటియుసి జిల్లా నాయకులు సుబ్బరాయుడు, టియుసిసి జిల్లా నాయకులు జయవర్ధన్, ఏఐసిసిటియు జిల్లా నాయకులు ఓబయ్య, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు రాము, టియుసి జిల్లా నాయకులు రమణయ్య, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మిరాజా, మాట్లాడుతూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మె చేపడుతున్నట్టు తెలిపారు. బిజెపి మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నింటినీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొస్తున్నారని, లేబర్ కోడ్‌లు అమలు

2

జగన్ పాలనలో రాష్ట్రం నాశనం :టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసీపీ అధినేత వైఎస్ జగన్ తన పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది గాక నేడు తన ఉనికి కాపాడుకోవడం కోసం అరాచకరాన్ని కొనసాగిస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో

2

రెండు కార్లు ఢీ - ఇద్దరు న్యాయవాదులు మృతి

ఆరుగురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - రాజం పేట: రాజం పేట పట్టణ శివారు ప్రాంతంలోని అశోక్ గార్డెన్స్ సమీపంలో బుధ వారం రెండు కార్లు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు సీని యర్ న్యాయవాదులు అక్కడికి అక్కడే మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి... రాజంపేట కోర్టులో ఓ కేసు విషయంగా వచ్చిన న్యాయవాదులు తిరుపతికి చెందిన మాచుపల్లి సుబ్రహ్మణ్యం యాదవ్ (65), పీలేరు కు చెందిన నూలివేటి రాజగోపాల్ (63), కుమార్ స్వామి లు తిరిగి సుజుకి బ్రీజా కారు లో తిరుపతి వెళుతున్నారు. రాయచూరు చెందిన వంగాల వెంకటేశ్వర్ రెడ్డి, విజయవర్ధన్ రెడ్డి, శైలజ, హాసిని, శంకరమ్మ లో తిరుమల దర్శనానికి వెళ్లి హుండాయ్ క్రేటా కారులో తిరిగి వస్తున్నారు ఈ క్రమంలో రాజంపేట అశోక్ గార్డెన్స్ వద్ద రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు న్యాయవాదులు అక్కడికక్కడే మృతి చెందగా కుమార్ స్వామికి స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిని 108 వాహనంలో రాజంపేట ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం తిరుపతి తరలించారు. మృతదేహాలను ఆసుపత్రిలోని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. రాజంపేట మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

2



జగన్ పాలనలో రాష్ట్రం నాశనం :టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులు శ్రీనివాసులురెడ్డి మండిపడ్డారు. బుధవారం ఈ సందర్భంగా కడప నగరంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 నుంచి 2024 మధ్య ఐదేళ్లపాటు మాజీ సీఎం వైఎస్ జగన్ రాష్ట్రాన్ని పాలించి అన్నింటా విఫలమయ్యారన్నారు. ఈ కారణంగానే గత ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు పరిమితం చేసినా ఆ పార్టీ నాయకులకు బుద్ధి రాలేదన్నారు. వైఎస్ జగన్ లక్షణాలే ఆ పార్టీ నాయకులు పుణికి పుచ్చుకున్నారన్నారు. నేడు ఆయన బంగారుపాలెంకు వెళ్లింది రైతుల కోసం కాదని, కేవలం విధ్వంసం సృష్టించాలన్న ఉద్దేశ్యంతో పర్యటించారన్నారు. ఆయన హయాంలో మామిడి రైతులను ఏనాడు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. మామిడిని కిలో రూ. 4 అదనంగా చెల్లించి కొనుగోలు చేసేలా ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే ఆయనకు రైతులు గుర్తుకు వచ్చాన్నారు. పెద్ద ఎత్తున ప్రజలను రెచ్చగొట్టడం ఆయనకు అలవాటుగా మారిందన్నారు. నిన్నటిరోజు నెల్లూరు జిల్లాలో మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి మహిళల వ్యక్తిగత జీవితాలను గురించి మాట్లాడిన అంశాలను ఖండిస్తున్నామన్నారు. చెల్లెలు వరుసయ్య ప్రశాంతిరెడ్డి గురించి ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతకరమన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన పెట్టుబడులు వస్తున్న తరుణంలో వైసీపీ నేతల తీరు ఆందోళన కలిగిస్తోందన్నారు. కేంద్ర సహకారంతో రాష్ట్రం ముందుకు వెళుతున్న తరుణంలో భయానక వాతావరణం సృష్టించి అజెండా ప్రకారం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వైసీపీ నేతలు అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైఎస్ జగన్ హయాంలో ఏర్పాటైన అర్కిటెక్చర్ యూనివర్శిటీ గురించి వైసీపీ నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అనుమతులు తీసుకు రావాలన్న విషయాన్ని మరిచి నేడు విద్యార్థుల భవిష్యత్తును ఆడుకోవడం తగదన్నారు. విద్యార్థులకు తగిన న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మన్సూర్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

మోడీ విధానాలను ప్రతిఘటిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కడప నగర కార్యదర్శి ఎన్. వెంకటశివ, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసులురెడ్డి, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు సుబ్బరాయుడు, ఏఐటీయూసీ నాయకులు లింగన్న, బ్రహ్మానందరెడ్డి, నాగిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, సురేష్, వేణుగోపాల్, భాగ్యలక్ష్మి, నాగేంద్ర, సునీల్, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా నాయకురాలు శాంతమ్మ, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. లక్ష్మీదేవి, 5వ జిల్లా కార్యదర్శి సుబ్బమ్మ మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, జిల్లా కోశాధికారి ఎస్. గోపి, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం నాయకుల తారక రామారావు, నరసింహ, వెంకటాద్రి,సాయి, వెంకటేష్, వెంకీ, వినయ్, వెంకటేష్, పోతు, శివయ్య , ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అను బంధం నాయకులు సుంకర.రవి, కిరణ్ శ్రీరామ్, మెడికల్ యూనియన్ నాయకులు ఎల్.భాస్కర్, ఏసన్న, బాలాజీ రావు సుబ్బారావు పవన్, దస్తగిరి, ఐఎంఎల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకట సుబ్బారెడ్డి డిపో కార్యదర్శి సుబ్బరాయుడు అధ్యక్షుడు రాఘురామయ్య, గోపి, నరిసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

కూటమి పరిపాలనలో ప్రజల్లో సంతోషం

విశాలాంధ్ర -సంబేపల్లె:కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలుసంతృప్తికరంగా ఉన్నారని టిడిపి నాయకులు కోటిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం దుద్యాల గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమం చేపట్టారు. ప్రజల నుండి విశేషమైన స్పందన లభిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశాలు మేరకు పల్లంవాండ్లపల్లె డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం పెంచిన పెన్షన్, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలు అందుతుండడంతో ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు బ్రహ్మానందరెడ్డి, రెడ్డి శేఖర్ రెడ్డి, సహదేవ రెడ్డి, శివమల్లు, పూజారి కిట్ట, రామచంద్రారెడ్డి, పల్లం సురేష్, పల్లం చిన్న వెంకటరమణ, పసల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. బుధవారం డిబిఎన్ పల్లె నందు ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే మా బాధ్యతగా భవిష్యత్తులో మరింత మెరుగైన పాలన కోసం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఇంకా భవిష్యత్తులో మరెన్నో సంక్షేమ పథకాలను మన రాష్ట్ర సీఎం చేపట్టబోయే ప్రతి పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించడం జరిగినది. అంతేకాకుండా 2047 సంవత్సరానికి ప్రపంచ పటంలో అమరావతి మొదటి స్థానంలో నిలబడే దానికి ఇప్పుడిప్పుడే అడుగులు పడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎస్పీ ఆదేశాలతో పాఠశాలల సమీప దుకాణాలను పరిశీలించిన ఎస్ఐ రవీంద్రబాబు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలోని పాఠశాలలకు సమీపంలో ఉన్న చిన్న చిన్న దుకాణాలను బుధవారం ఎస్సై రవీంద్రబాబు తన సిబ్బందితో కలిసి తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీల్లో పాఠశాలల సమీపంలో చిన్నారులకు హానికరమైన తినుబండారాలు, పదార్థాలు, పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న దుకాణాలను గుర్తించి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుని జరిమానాలు విధించారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని హానికర పదార్థాలు విక్రయించే దుకాణాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఇటువంటి ప్రత్యేక డ్రైవ్స్ ఎప్పటికప్పుడు కొనసాగుతాయని ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు. ఎక్కడైనా పాఠశాలకు సమీపంలో హానికర పదార్థాలు , పొగాకు ఉత్పత్తులు అమ్మినట్లు తెలిస్తే పోలీసు వారికి ప్రజలు సమాచారం అందజేయాలన్నారు. పోలీస్‌లు తదితరులు పాల్గొన్నారు.

వాతావరణ కేంద్రాలలో నలుగురు టెక్నీషియన్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-రాయచోటి:జిల్లాలో ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలలో నలుగురు టెక్నీషియన్ల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టుగా సిపిఓ వెంకట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియామకానికి అర్హతలు. అన్నమయ్య జిల్లా వాసులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్/మెకానికల్/సంబంధిత సబ్జెక్టులో ఐటిఐ చేసి ఉండి 04 సంవత్సరాల అనుభవం (లేదా) డిగ్రీ/ డిప్లమా కలిగి ఉండి 02 సంవత్సరాలు అనుభవం ఉన్నవారు. పై అర్హత కలిగిన వారు తమ రెస్యూమ్ ను అవసరమైన డాక్యుమెంట్లతో జతపరిచి సిపిఓ కార్యాలయం, కలెక్టరేట్ నందు ఈనెల 12వ తేదీ లోపు సమర్పించాలని తెలిపారు. ఇతర వివరాలకు 7036012154 సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

దేశ వ్యాప్త సమ్మె విజయవంతం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఉదయం ఏఐటియుసి, సిఐటియు అద్వర్యంలో చేపట్టిన దేశ వ్యాప్త సమ్మె విజయవంతం అయింది. ఎర్ర జెండాలను పట్టుకుని భారీ ప్రదర్శన చేసి అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు మాదిరాజు గంగాధర్, సిఐటియు నాయకులు సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మికులు విధులకు గైర్హాజరయ్యి ఒక రోజు లాస్ ఆఫ్ పే చేసుకుని కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఏఐటియుసి నాయకులు కృష్ణ చైతన్య, సరోజమ్మ,నిర్మల, విజయమ్మ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య,మండల కార్యదర్శి డి రాజశేఖర్, సిఐటియు నాయకులు, సిపిఎం నాయకులు తదితరులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారు.

రోడ్డుకు ఇరువైపులా స్థలాలు, ఇల్లు కోల్పోయిన వారికి న్యాయం జరిగేటట్టు చూస్తాం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి లోని జాతీయ రహదారికి రోడ్డు ఇరువైపులా ఇల్లు స్థలాలు కోల్పోయిన వారికి తగనంత న్యాయం జరిగేటట్టు చూస్తామని రాష్ట్ర రవాణా , క్రీడా , యువజన శాఖా మంత్రి సోదరుడు రాయచోటి టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి లోని ఇల్లు కోల్పోయిన వారి ఎన్ హెచ్ ఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఎస్ అధికారులు ఇచ్చిన కొలతల కన్నా ఎక్కువ ఇల్లు కూలగొడుతున్నారని దీనికి తోడు ఇంటికి నష్టపరిహారం తగినంత ఇవ్వలేదని ఇచ్చిన ఫలితాలు కన్నా ఎక్కువ పగలగొట్టారని వారు వాపోయారు. ఇంకా కొంతమంది ఇంతవరకు రోడ్డుకు ఇల్లు కోల్పోయిన వారికి పరిహారం అందడం లేదని లక్ష్మీ ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఇంకా ఎవరెవరికి పరిహారం అందాలో వారికి పరిహారం అందేటట్లు చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఇన్చార్జి యనమల మదనమోహన్ , బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు , టిడిపి యువ నాయకులు ఆరిఫ్, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, మండల టిడిపి యూత్ ప్రెసిడెంట్ పకీరప్ప, శ్రీనివాసులు, శివ, వెంకటేశ్వర్లు, కావలి ఆంజనేయులు, రామచంద్ర, మసూద్, జే కే రెడ్డి, డీలర్ అన్వర్ , గురు స్వామి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర- పెద్దతిప్ప సముద్రం: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికుల డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక చట్టాలు అన్నిటిని రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ తీసుకొస్తుందని వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ లేబర్ చట్టాలు అమలు అయితే కార్మికులు తమ సమస్యలపై నిరసన తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు సురేంద్రబాబు, నాయకులు శ్రీ వాణి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి మావిళ్ళ వెంకటా చలపతి, అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్స్ పంచాయతీ కార్మికులు కె రామచంద్ర, టి శంకర, పి రమణ, కె రామచంద్ర స్వచ్ఛ భారత్ కార్మికులు మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ సాగులో విత్తన శుద్ధి చేపట్టాలి

విశాలాంధ్ర-సంబేపల్లె: ఖరీఫ్ సీజన్లో వేరుశనగ పంట సాగులో రైతులు విత్తన శుద్ధి చేపట్టాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కిషోర్ నాయక్ తెలిపారు. బుధవారం గున్నికుంట్ల, గురిగింజకుంట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ వేరుశనగ విత్తన సాగులో విత్తన శుద్ధి చేపడితే వేరు సంబంధిత వ్యాధులు రాకుండా మొలకెత్తు తాయని తెలియజేశారు. అర్హులైన రైతులు జాబితాలో పేర్లు లేకుంటే వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు సంబంధిత పత్రాలను అందించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటరమణ, గ్రామ వ్యవసాయ అధికారి శ్రీకర్, గ్రామ అగ్రికల్చర్ అధికారి మన్నయ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతు గోడు పట్టని కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-రాయచోటి: వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద అభిమానంతో ప్రజలు ముళ్ళ కంచెలను లెక్కచేయకుండా పెద్ద ఎత్తున తరలివచ్చారని, కూటమి ప్రభుత్వం పోలీసులను అడ్డు పెట్టుకొని ఎన్ని అడ్డంకులను సృష్టించినా జగనన్నపై ఉన్న అభిమానాన్ని తగ్గించలేరని, దానికి ఉదాహరణ. బంగారుపాలెం ఘటనేనని వైఎస్ఆర్సిపి బీసీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ అన్నారు. బుధవారం తన కార్యాలయం లో విలేకరులతో మాట్లాడుతూ వైయస్ జగన్ బంగారుపాళ్యంకు వస్తున్నారని తెలుసుకొని వెళ్తున్న మామిడి రైతులను, రోడ్డు వెంబడి వెళ్తున్న ద్విచక్ర వాహన దారులను సైతం పోనీయకుండా కూటమి ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతులను ఆదుకోకపోగా వారిని ఆదుకోవడానికి వస్తున్న వైఎస్ జగన్ ను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు.

పంటల బీమాపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-లింగాల: పంటల బీమాపై రైతులకు వ్యవసాయ అధికారి రమేష్ అవగాహన కల్పించారు. లింగాల మండలం రామన్న తలపల్లి (రామట్లపల్లి) గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయన రైతులకు పంటల బీమా గురించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని పొందేందుకు రైతులు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. మూడు రకాలుగా బీమా ప్రీమియం చెల్లించవచ్చన్నారు. బ్యాంకులలో రైతులు రుణం రెన్యువల్ ద్వారా, అలాగే కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా లేదా రైతులు స్వయంగా ఫసల్ బీమా యోజన పోర్టల్లో నమోదు చేసుకోవచ్చన్నారు. రైతులు ప్రీమియం చెల్లించే సమయంలో వన్ బి ఆధార్ కార్డు బ్యాంకు ఖాతా జిరాక్స్ మొబైల్ నెంబరు. అలాగే కౌలు రైతు అయితే సిసిఆర్సి కార్డు పంట ధ్రువీకరణ పత్రము తప్పనిసరిగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. బీమా ప్రీమియం వివరాలను ఆయన వెల్లడించారు.

వాతావరణ ఆధారిత బీమా : పంట ఎకరాకు రూ. 2వేలు, వేరుశనగ రూ. 560లు, బత్తాయి రూ.2759లు, అరటి రూ. 3025లు

దిగుబడి ఆధారిత బీమా : వరి రూ. 84లు, జొన్న రూ.కంది రూ. 36లు. మినుము రూ. 38లు పసుపు రూ. 180లు ఉల్లి రూ. 90లు చెల్లించాల్సి ఉంటుందన్నారు వాతావరణ ఆధారిత బీమా తలకు జూలై 15వ తేదీ లోపు, అలాగే దిగుబడి ఆధారిత బీమా పంటలకు జూలై 31వ తేదీ లోపు, రంగా వణికి మాత్రం ఆగస్టు 15వ తేదీ లోపు ప్రీమియం చెల్లించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు గురించి, రక్షణ చర్యలు గురించి ట్రైనర్ భాస్కర్ రెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ నరసింహారెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది మౌనిక, ఇంచార్జ్ జయ నాయక్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఆగస్టులో 50 క్యూసెక్కుల నీరు విడుదల : డీఈ శిరీష్ కుమార్

విశాలాంధ్ర-గాలివీడు : వెలిగల్లు రిజర్వాయర్ లో ప్రస్తుతం 2.7 టీఎంసీల నీరు నిల్వవుండగా అందులో ఆగస్ట్ మొదటి వారంలో కుడి కాలువ ద్వారా 50 క్యూసెక్కులు రైతాంగం కోసం దాదాపు రెండు మసాల పాటు నీటిని విడుదల చేయనున్నట్లు ప్రాజెక్టు డీఈ శిరీష్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా బుధవారం కాలువలో పేరుకుపోయిన జమ్ము, చెత్తా చెదారాన్ని జేసీబీ యంత్రాల సాయంతో శుభ్రం చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్ట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి: కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేసి, పాత కార్మిక చట్టాలను యదావిధిగా కొనసాగించాలని, అంగన్వాడీ, మున్సిపల్ వర్కర్స్ కు తల్లికి వందనం పథకంతో పాటు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ అంగన్వాడి వర్కర్స్ & హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరి, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మె సందర్భంగా బుధవారం ఏఐటీయూసీ-ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మోకాళ్ళపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తామని పెద్ద ఎత్తున నినదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్స్ గా గుర్తించి, అందుకు అనుగుణంగా జీవో విడుదల చేయాలని కోరారు. బయోమెట్రిక్, ఫేషియల్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కో కన్వీనర్ నేలపాటి శ్రీనివాసులు, నాయకులు కేశవరావు, హరి, అంగన్వాడీ అసోసియేషన్ నాయకులు రేణుక, అనురాధ, స్వర్ణ కుమారి, పద్మావతమ్మ, సావిత్రి, దుర్గా, తులసి, తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు మెరుగైన సేవలు అందించాలి

విశాలాంధ్ర-వేంపల్లి: ఆధునిక సాంకేతికతో పాటు వాహన దారులకు అందించే సేవల విషయంలో మెరుగైన సేవలు అందించాలని బిపిసిఎల్ టెర్రిటరీ మేనేజర్ వేణుగోపాల్ అన్నారు. నందిపల్లె గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మిత్రేష్ ఫ్యూయల్స్ పెట్రోల్ బంకును బుధవారం బిపిసిఎల్ టెర్రిటరీ మేనేజర్ వేణుగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతలో బిపిసిఎల్ ఫ్యూయల్స్ ముందు వరుసలో ఉంటుందని చెప్పారు. పెట్రోల్, డీజిల్ కొరకు వచ్చే వాహనదారులకు నాణ్యత గల ఫ్యూయల్స్ ను మెరుగైన సేవలను అందించి ప్రజల, వాహనదారుల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బిపిసిఎల్ ఇంజనీర్ కేతన్ , సేల్స్ ఆఫీసర్ నరేంద్రకుమార్ రెడ్డి, డీలర్ అంబకపల్లె జగదీష్, వేంపల్లె తహసీల్దార్హరినాథ్రెడ్డి,లింగాల తహసీల్దార్ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

జమ్మలమడుగు నియోజకవర్గంలో 1451 దొంగ పింఛన్లు

వైకాపా హయంలో విచ్చలవిడిగా అనర్హులకు మంజూరు

వైద్యుల ముందు హాజరయ్యేందుకు నోటీసులు :కమిషనర్ శేషఫణి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : దివ్యాంగుల పింఛనుదారులలో అనర్హులు కుప్పలు తెప్పలుగా బయటపడుతున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అనర్హులకు పింఛన్లు మంజూరైనట్లు బట్టబయలవుతోంది. జమ్మల మడుగు నియోజకవర్గ వ్యాప్తంగా 5,828 దివ్యాంగుల కేటగిరి పింఛన్లు పొందుతున్నారు. ఇందులో 1,451 అనర్హులని అధికారుల తనిఖీల్లో వెల్లడైంది. మాజీ సీఎం జగన్ నియోజకవర్గం పులివెందులలో బోగస్ పింఛన్లు ఎక్కువగా మంజూరైనట్లు అధికారులు తనిఖీల్లో గుర్తించారు. మొత్తం దివ్యాంగుల పింఛన్లు 7,487 ఉండగా ఇందులో 1,708 బోగస్ దివ్యాంగుల పింఛన్లు ఉన్నట్లు బట్టబయలైంది. అంధత్వం, రే చీకటి, వినికిడి లోపం, కాళ్లు, చేతులు వంకర లేకున్నా ఉన్నట్లు చూపి దొంగ పింఛన్లు మంజూరు చేశారు. తప్పుడు సదరం ధ్రువీకరణ పత్రాలు తీసుకుని పింఛన్లు పొందుతున్న వారు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. కంటి చూపు సరిగా లేనట్లు ధ్రువీకరణ పొందిన వారు, చెవుడు లేకపోయినా ఉన్నట్లు చూపి బోగస్ పింఛన్లు తీసుకుంటున్నట్లు తేలింది. ఈ విషయాన్ని ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషఫణి వద్ద ప్రస్తావించగా గుర్తించిన వారికి సదరం ధ్రువీకరణ పత్రాల తనిఖీకి రావాలని నోటీసులు జారీ చేశామని వీరు సూచించిన తేదీలో వైద్యుల ముందు హాజరు కావాల్సి ఉందన్నారు.

ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా చెన్నూరు శబరి



విశాలాంధ్ర-చెన్నూరు : కడప జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ గా చెన్నూరు శబరి ఏకగ్రీవంగా నియమితులయ్యారు. కడపలో నిర్వహించిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శబరి మాట్లాడుతూ కడప జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే తన దృష్టికి వచ్చిన సమస్యలపై పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ లు పాల్గొన్నారు.

అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం

విశాలాంధ్ర-కలికిరి :జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ఈనెల 10న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ను నిర్వహిస్తున్నాం ఈ కార్యక్రమానికి పీలేరు శాసనసభ్యులు ఎన్ కిషోర్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గత విద్యా సంవత్సరపు ప్రగతిని, తల్లికి వందనం సంబంధించి విద్యార్థులచే తల్లికి పాదపూజ,అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమంలో విద్యార్థులచే మొక్కలు నాటించడం జరుగుతుంది.

ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమం

విశాలాంధ్ర-కలికిరి :కలికిరి మండలం లోని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలకు చెందిన పాఠశాలలు, కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ను నిర్వహించనున్నారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమానికి పీలేరు శాసన సభ్యులు ఎన్ కిషోర్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయు చున్నారు. ప్రతి పాఠశాల, కళాశాలలో జరుపబడును.

రైతు వ్యవసాయ కార్మిక సంఘాల సమ్మె విజయవంతం

విశాలాంధ్ర-సంబేపల్లె: దేశవ్యాప్తంగా జరుగుతున్న రైతు వ్యవసాయ కార్మిక సంఘాల సమ్మెను బుధవారం జయప్రదం చేసినట్లు ఏపీ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.రామచంద్ర, సిఐటియు మండల నాయకులు అనసూయమ్మ పద్మజ తెలిపారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండలంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెక్టార్ నాయకులు, జయ కళ, లక్ష్మీదేవి, సబీనా, వీఆర్ఏలు రెడ్డమ్మ, వలి హైదర్ వలీ, రైతులు విశ్వనాథరెడ్డి, కృష్ణారెడ్డి, ఆంజనేయులు, వెంకటరమణ, వీరికి మద్దతుగా పోస్టల్, స్టేట్ బ్యాంక్ గ్రామీణ బ్యాంక్ ఎల్ఐసి, ఆశ వర్కులు, గ్రామపంచాయతీ వర్కర్స్, యానిమేటర్స్ తదితరులు మద్దతు తెలియజేశారు.

ఘనంగా పీర్ల ఊరేగింపు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి మండలం పాములూరులో మస్తాన్ పీరు ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పీటా మొహరం పర్వదినం పురస్కరించుకుని పీర్ల మహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈ క్రమంలో బుధవారం పీర్ల మహోత్సవం వైభవంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో చిందులతో కార్యక్రమం సాగింది. ఊరేగింపు అనంతరం జల్దికి తీసుకెళ్లడంతో మహోత్సవం ముగిసినట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

కుష్టు నివారణపై అవగాహన

విశాలాంధ్ర- పులివెందుల: తొండూరు మండలం సంత కొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పీఎంఎస్ఎంఏ కార్యక్రమంలో భాగంగా బుధవారం కుష్టు నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిబి ముక్తి భరత్ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. పొగాకు, సిగరెట్ వంటి దురలవాట్లకు అసలు కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే లెప్రసీ వ్యాధిగ్రస్తులకు ఎం సి ఆర్ పాదరక్షలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ పీఎంఓ సుబ్బారెడ్డి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ నిరసన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కార్మిక హక్కులు కాలరాసే కొత్తగా చేసిన నాలుగు కార్మిక చట్టాలు రద్దు చేయాలని కనీస వేతనం 26వేలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మంజుల డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహసిల్దార్ శోభన్ బాబుకి వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వి గంగా సురేష్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పార్వతి, భారతి,రజిని తులసి, తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఓ, సర్వేయర్‌ల పని తీరుపై విచారణ జరపాలి

సీపీఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వీఆర్వో మరియు సర్వేయర్లు చేసిన రెవెన్యూ పనులపై విచారణ జరపాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మండలంలోని వీఆర్వో, సర్వేయర్లు భూములు ఆన్లైన్లు, కౌలతలు, వివాదంలో ఉన్న భూములు, అక్రమంగా ఆక్రమించుకొని స్వాధీనం చేసుకున్న కబ్జాదారుల భూములను కబ్జాదారులకు సక్కపెట్టడంలో ఈ రెండు శాఖల అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి కబ్జాదారులతో కుమ్మక్కై లక్షల రూపాయలు దోచుకుని కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ భూములను సైతం కబ్జాదారులకు ఆన్లైన్ చేపించారని వారు పేర్కొన్నారు. 2019 నుంచి ఇప్పటివరకు వారు చేసిన పని తీరుపై బద్వేలు ఆర్డీవో విచారణ జరపాలని అధికారుల బదిలీలను కొద్ది కాలం వాయిదా వేసి వారి పనితీరుపై విచారణ జరిపి తర్వాత బదిలీలు కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. జాతీయ రహదారులకు సైతం కేటాయించిన భూముల్లో అక్రమాలు చేసి డబ్బులు కాజేశరని ఆయన అన్నారు. కాబట్టి ఆర్డీవో, జిల్లా కలెక్టర్ బ్రహ్మంగారి మఠం మండలంలోని రెవెన్యూ అధికారుల బదిలీలను కొద్ది కాలం వాయిదా వేసి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆక్రమణకు గురైన భూముల లిస్టును తీసుకొని ఎవరి పరిధిలో చేశారు. ఏ సంవత్సరంలో చేశారు. అనే లిస్టును జిల్లా కలెక్టర్ కు అప్పగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులుసొమి రెడ్డిపల్లి నారాయణ చేజర్ల రవిలు పాల్గొన్నారు.

మెగా పిటిఎం 2.0 కు పూర్తయిన ఏర్పాట్లు

సుందరంగా ముస్తాబైన పాఠశాలలు కళాశాలలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి దాదాపు 2.91 లక్షల మంది విద్యార్థులు,13వేల మంది టీచర్లు,152 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నుండి 32 వేలు మంది విద్యార్థులు,1600 మంది అధ్యాపకులు పాల్గొననున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఈ నెల 10న నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ నిర్వహణకు విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని ఏర్పాట్లు పురయ్యాయి. జిల్లాలోనీ అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు సుందరంగా ముస్తాబయ్యాయి. బుధవారం జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల ట్రయల్ రన్ నిర్వహించారు. ప్రతి పాఠశాల కళాశాల నుండి 2 నిమిషాలు వీడియోగ్రఫీ రెండు ఫోటోగ్రాఫ్ లను అప్లోడ్ చేశారు. ఆయా పాఠశాలల్లో కళాశాలలో ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ప్రముఖులు,మేధావులు హాజరుకానున్నారు. జిల్లా వ్యాప్తంగా 2821 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో దాదాపు 2.91 లక్షల మంది విద్యార్థులు 13,000 మంది టీచర్లు,152 ప్రభుత్వ,ప్రవేటు కళాశాలలో దాదాపు 32వేలు మంది విద్యార్థులు, 1600 మంది అధ్యాపకులతో పండుగ వాతావరణం జరగనున్నాయి.

అంగన్‌వాడీల ధర్నా

విశాలాంధ్ర-పెద్దమండ్యం : మండలంలోని అంగనవాడీ కార్యకర్తలు, వర్కర్ లుసంఘ మిత్రాలు వారి హక్కుల కోసం ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనికి దగ్గ వేతనం ఇవ్వాలి అని ఫేస్ యాప్ రద్దు చేయాలి అని సమాన హక్కులు కాలించాలని సుప్రీం కోర్ట్ ఆదేశాలను పాటించాలని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల అంగన్ వాడి కార్యకర్తలు వర్కర్లు, సంఘ మిత్రలు, పాల్గొన్నారు.

స్వయం ఉపాధి సాధనకు మహిళలకు అవకాశం - వికసిత ఫౌండేషన్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : "మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా మారితే, కుటుంబం, సమాజం, దేశం కూడా అభివృద్ధి బాటలో నడుస్తుంది వికసిత ఫౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మీదేవి అన్నారు. కడప స్థానిక బాలాజీ నగర్ రోడ్ నెంబర్ 13 యూత్ హాస్టల్ బిల్డింగ్ నందు వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుపని శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక మహిళ తనకవసరమైన పనిని నేర్చుకుని ఉపాధి పొందగలగడం అనేది ఆమెకు భద్రతనిస్తుంది. ఈ ఉచిత కుట్టుపని శిక్షణ కార్యక్రమంలో 18 ఏళ్ల వయసు నుండి 36 వయసు మధ్యగల మహిళలు ఎవరైనా రిజిస్టర్ చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు. ఈ శిక్షణలో పాల్గొనదలచినవారు ముందుగా తమ వివరాలను 8317594231, 9966448383, 6304716822 నమోదు చేసుకోవాల్సిందిగా నిర్వాహకులు తెలిపారు.

కార్మికుల హక్కులు కాలరాస్తే మోడీ రాజకీయ పతనం తప్పదు

సమ్మెలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదించి లేబర్ కోట్లుగా కుదిరించి కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన 4లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయా లని, కనీస వేతనం 26వేల రూపాయలు తక్షణమే అమలు చేయాలని పని ప్రదేశాల్లో కార్మికులకు రక్షణ కల్పించాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కమలాపురం ఐసిడిఎస్ ఆఫీస్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ అనంతరం తాసిల్దార్ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు డి రాణి పి చంద్రశేఖర్ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి సుభాషిని జిల్లా అధ్యక్షులు మరియమ్మలు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్లల్లో కార్మిక చట్టాలను నీరుగార్చిందని, సులభతర వాణిజ్యం నెపంతో కార్మికులకు వ్యతిరేకంగా ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికులు బ్రిటిష్ కాలం నాటి చట్టాలు సైతం మార్పులకు చర్యలు ఆచరిస్తున్నరాని విమర్శించారు. భారతీయ న్యాయ సంహిత చట్టం సెక్షన్ 111 కింద ఉత్తర ప్రదేశ్ లోని ఫరీదా బాద్ గ్లాస్ బ్యాంగిల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చార్టర్ ఆఫ్ డిమాండ్స్ ఇచ్చినందుకు ఇరవై నాలుగు రోజులు బెయిల్ లేకుండా సెంటర్ జైల్లో ఉన్నారు. అలాగే ఎస్మా కేవలం అత్యవసర సర్వీసులకు మాత్రమే ప్రయోగించే వారు, ఇప్పుడు అంగన్ వాడి కార్యకర్తల పై కూడా ప్రయోగిస్తున్నారన్నారు. వీటిని తక్షణమే ఉపసంహరించాలని లేకపోతే కార్మికుల ఆగ్రహం చవి చూడాల్సి వస్తుందని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు.కార్మికుల సమ్మె హక్కును హరిస్తు 10 గంటలు పనికి పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడి, సెక్యూరిటీ ,స్కీం కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలోని కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాలు తీసుకొచ్చి భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి జి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి పళ్ళ వర ప్రసాద్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు అరుణ, యశోద, శివమ్మ, నాగలక్ష్మి, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు అమ్ములు, రాణి, అనసూయ పాల్గొన్నారు.

256,257 బూత్‌ల పరిధిలో తొలి అడుగు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక రెండు, మూడు వార్డుల పరిధిలోని 256,257 బూతుల పరిధిలో కూటమి శ్రేణులు బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి నియోజకవర్గ టిడిపి బాధ్యులు భూపేష్ రెడ్డి చొరవతో పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి ఎలకల బయపు రెడ్డి, పట్టణ అధ్యక్షులు సంజీవరెడ్డి, కూటమి శ్రేణులు తుంగమోహన్, కొండారెడ్డి, రఫీ, సంజీవులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరి సాగులో మెళకువలు:ఏఓ ఎస్వీ.సురేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-కడప : కడప మండల పరిధిలోని పాత కడప,మోడమీద పల్లి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ అధికారి యస్. వి. సురేష్ కుమార్ రెడ్డి వరి పొలాలను సందర్శించడం జరిగింది. వరి నారుమల్లు, ప్రధాన పొలాల్లో రైతులు కేఎన్ఎమ్ 1638 మరియు 733 రకాలను సాగుచేశారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వలన అన్ని పొలాల్లో నాటిన 3 రోజుల నుండి పూర్తిగా పైరు ఎండిపోయి మాడు లక్షణాలు కనిపిస్తున్నాయి దీని నివారణకు గాను పాలీఫీడ్(19-19-19) 5 గ్రాములు ం 0.2 గ్రాములు చిలేటేడ్ జింక్ సల్ఫేట్ కలిపి నాటిన 3 రోజు నుండి పిచ్చికారి చేయాలి అని తెలిపారు. అనారు కోనలు తుంచి నాటుకోవడం ద్వారా ఆకుముడత నివారించవచ్చు అని తెలిపారు. అలాగే వరిలో కాలి బాటలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ప్రతి 2 మీటర్లకు 20 సెంటీమీటర్లు వెడల్పుతో తూర్పు పడమర దిశలో కాలి బాటలు తీయాలని తెలిపారు ఈ కాలిబాటలు తీయడం వలన సుడిదోమ ను నివారించవచ్చును.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దస్తగిరి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

విశాలాంధ్ర-గాలివీడు : రాష్ట్రంలో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని వైసీపీ యూత్ అధ్యక్షుడు మంచూరి వెంకటరమణారెడ్డి, మైనారిటీ నాయకులు వేంపల్లి షమీర్ అన్నారు.మండలంలో యూత్ నూతన కమిటీ ఏర్పడింది. అనంతరర మొదటిసారిగా మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిని కలసి పూలమాలలు,దుశ్శాలువాతో సత్కరించారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తమ నాయకుడు శ్రీకాంత్ రెడ్డిని గెలిపించుకుని ఆయన్ను మంత్రి స్థానంలో చూడాలన్నదే తమ ధ్యేయమన్నారు.త్వరలో జగనన్న అభివృద్ధి,సంక్షేమం గ్రామాల్లో ప్రజలకు వివరించడంతో పాటు కూటమి ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలపై ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పలు గ్రామాల వైస్సార్సీపీ యూత్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

తుమ్మలపల్లె - యలంకూరు పల్లె మధ్య రోడ్డు పనులు పూర్తి

ఎమ్మెల్యే ఆది చొరవతో రూ1.20 కోట్లు మంజూరు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామం నుండి వీరపునాయునిపల్లె మండలం యలంకూరు పల్లె గ్రామం వరకు గుంతలమయమై అసౌకర్యంగా ఉన్న రహదారికి మోక్షం లభించింది. ఆయా గ్రామాల మధ్య బిటి రోడ్డు (తారు రోడ్డు) ఏర్పాటు పనులు మంగళవారం పూర్తి అయ్యాయి. సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం కోసం ఉపాధి హామీ పథకం నిధులు రూ1.20 కోట్లు ఖర్చు చేశారు. తారు రోడ్డు పనులు పూర్తి కావడంతో ప్రయాణం సౌకర్యవంతంగా సులభతరంగా ఉంటుందని ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీటీ రోడ్డు నిర్మాణానికి చొరవ చూపి నిధుల మంజూరుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డికి ఈ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

నాలుగు లేబర్ చట్టాలను రద్దు అయ్యేంత వరకు పోరాటం

విశాలాంధ్ర -రాజంపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సమ్మెలో భాగంగా. రాజంపేటలో కార్మిక సంఘాలన్నీ అంగన్వాడి. భవన నిర్మాణం కార్మిక సంఘం. మున్సిపల్ కార్మికులు. ఆటో ఆశా ఆర్టీసీ హాస్టల్ వర్కర్స్ వీఆర్ఏ ఎలక్ట్రికల్ యూనియన్ హాస్టల్ వర్కర్స్ హమాలి యూనియన్ కూడా తమ వీధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు పలికింది.సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి వి.మహేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేలు రవికుమార్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గాలి చంద్ర, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సికిందర్ మున్సిపల్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి పివి రమణ, అంగన్వాడి జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం ఈశ్వరమ్మ మాట్లాడుతూ బిజెపి మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నింటినీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొస్తున్నారని, లేబర్ కోడ్‌లు అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు.కార్మిక సంఘాల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. 73 షెడ్యూల్లోని కార్మికులు మునిసిపల్ అంగన్వాడి ఆశా తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక చిరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీరి సమస్యలపై నిరసన తెలుపుకొనే అవకాశం కోల్పోతారని, ఇది ఒక రకంగా దేశంలో నిర్బంధ నిరంకుశ విధానాలను అవలంభించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ఆటో హమాలి వీధివిక్రయ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సిఐటియు నాయకులు వెంకటయ్య నరసింహులు పరమేగారి సుబ్రహ్మణ్యం రమణ దస్తగిరి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ పీసీ శేఖర్ చలపతి శివ ఓబయ్య ప్రసాదు లక్ష్మీదేవి విజయమ్మ అమరావతి శంకర్ పెంచలయ్య లక్ష్మీకర్ రెడ్డి సుబ్బరాయుడు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం..

మేడా బాబు రాకతో కన్నీరు కార్చిన కార్యకర్త..

విశాలాంధ్ర -రాజంపేట: నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి సేవ చేస్తూ నాయకులు మారినా జండా వదలకుండా తెలుగుదేశం పార్టీ ఎదుగుదలకు అనేక త్యాగాలు చేసిన కూచువారి పల్లె గ్రామ పంచాయతీలోని డిబిఎన్ పల్లె అరుంధతి వాడకు చెందిన వార్డ్ సభ్యులు పెంచలయ్య ఇటీవల పక్షవాతానికి గురై మంచానికే పరిమితమయ్యారు. గత మూడు నెలలుగా టీడీపీ నాయకులు ఎవరైనా రాకపోతారా, తనను పరామర్శించకపోతారా అని ఎదురు చూశారు. మాటలు, చేయి, కాలు పడిపోయిన పెంచలయ్య నాలుగు దశాబ్దాల కాలంలో పార్టీ కోసం తాను ఎంత కష్టపడ్డాడో ఒక పేపర్ లో రాసుకుని రాజంపేట నియోజకవర్గం లోని తెలుగుదేశం నాయకులకు చేరవేసేందుకు అనేక ప్రయత్నాలు చేశారు.తెలుగుదేశం పార్టీలో కనీసం ఓదార్చే నాయకుడే లేడని అసంతృప్తిగా ఉన్న సమయంలో టీడీపీ కార్యకర్తలకు అండగా నేనున్నానంటూ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి (మేడా బాబు) బుధవారం డిబిఎన్ పల్లె అరుంధతి వాడకు చేరుకొని కార్యకర్తను పరామర్శించి తమ వంతు సహాయంగా ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మేడా బాబు కార్యకర్త పెంచలయ్య, అతని కుటుంబంతో మాట్లాడుతూ తాను వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని, పింఛన్ ఏర్పాటుకు కృషి చేస్తానని, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం అక్కడికి చేరుకున్న గ్రామస్తులు మేడా బాబుతో మాట్లాడుతూ తమకు రోడ్లు లేవని, డ్రైనేజీ వ్యవస్థ లేక ఇంటి ముంగిట, రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తూ తరచూ రోగాల బారిన పడుతున్నామని మేడా బాబుతో ఏకరువు పెట్టారు. గ్రామంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి దళిత వాడలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్ ఉపాధ్యాయులు ఆదిశేషారెడ్డి, వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించండి :ఏఐటీయూసీ

విశాలాంధ్ర- బద్వేలు : దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా బద్వేల్ పట్టణం లోని నెల్లూరు రోడ్లో అంబేద్కర్ విగ్రహానికి బుధవారం పూలమాలవేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూదేశంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటినుండి నియంతృత్వాన్ని నిరంకుశ పాలనను కొనసాగిస్తుందన్నారు. కడప జిల్లాలోని ఉక్కు పరిశ్రమను ప్రారంభించాలన్నారు.బిల్డింగ్ కార్మికుల సంక్షేమ బోర్డులో తీసుకున్న డబ్బును జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గురయ్యా శ్రీనివాస రాజు నరసయ్య నరసింహులు వెంకటరెడ్డి దేవా ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నాగేంద్ర మహేష్ మదన్ నరసింహ కార్మికులు పుల్లమ్మ స్లీవమ్మ మధు శ్రీనివాసులు శ్రీను కార్మికులు పాల్గొన్నారు.

అట్టహాసంగాసాగిన సుపరిపాలన తొలి అడుగు

విశాలాంధ్ర - బద్వేలు : మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు మహబూబ్ నగర్ లో బుధవారం సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపాలిటీలోని పోరుమామిళ్ల రోడ్డు 7,8 వ వార్డ్లో యువనేత రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రితేష్ రెడ్డి స్థానిక టిడిపి నేతలు బాణసంచా పేల్చుతూ పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక టిడిపి నాయకులతో కలిసి చాకలి వీధిలో గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం అందించే పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు, అక్కడి స్థానికులసమస్యలను పరిష్కరించాలని అక్కడే ఉన్న సచివాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు నాగేందర్ పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి, బిగ్ బాస్, గోపవరం వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి కాలువపల్లి సర్పంచ్ పసుపులేటి శ్రీనివాసులు లాయర్ ప్రసాద్13వ వార్డు ఇన్చార్జ్ హుస్సేన్ (కాట్రాజు) ఖాజా రవి శేఖర్ రెడ్డి రంగయ్య నాగభూషణం, సింగసాని బుజ్జి, జహంగీర్ భాష, ఆలంగీర్, బుల్లెట్ కృష్ణారెడ్డి, షరీఫ్, బిజీ వేముల రాజశేఖర్ రెడ్డి, మన్యం సుధాకర్ రెడ్డి, శివయ్య స్వామి, లకిడి విజయభాస్కర్, నాగేంద్ర, రాజేష్, శేఖర్ రెడ్డి జనసేన నాయకులు సింగంశెట్టి వెంకట సుబ్బయ్య చిన్ని సుబ్బారావు దద్దం నాగార్జున పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెకు మద్దతుగా విద్యుత్ ఉద్యోగుల ధర్నా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జూలై 9న దేశవ్యాప్తంగా జరుగనున్న సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా ఏపీ విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పిలుపు మేరకు, వైఎస్ఆర్ కడప జిల్లా రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (ఆర్టీపీపీ) ప్రాంగణంలోని పవర్ హౌస్ ప్రధాన గేటు వద్ద బుధవారం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు భారీగా పాల్గొని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నా శివయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ పేరుతో 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావడం, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ వైపు నెట్టడం ఎంతో ప్రమాదకరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టం-2003కు కొత్త రూపమిచ్చి 2022 నాటికే ప్రైవేటీకరణకు బాట వేయడం, స్మార్ట్ మీటర్ల పేరిట మీటర్ రీడర్లను ఉద్యోగ రహితులుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇవన్నీ వ్యతిరేకిస్తూ జూలై 9 సమ్మెను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ధర్నాలో విద్యుత్ ఉత్పత్తి, కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన కాంట్రాక్టర్లు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టర్లు బుధవారం కడప నగరపాలక సంస్థ కమిషనర్ ను ఆయన నంబర్లో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనరల్ ఫండ్ కింద చేసిన పనులకు సంబంధించి బిల్లులు ఆన్లైన్ చేయమని అయినప్పటికీ మార్చ్ 20 25న బిల్లులు తిరిగి వచ్చాయనీ తెలిపారు. సి ఎఫ్ ఎం ఎస్ ద్వారా చేసినవి మార్చి 20 25 బిల్లులు తిరిగి వచ్చాయన్నారు. అందువలన. చేసిన పనులకు సంబంధించి మంజూరు చేయాలని కమిషనర్ను కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు శివకేశవ, ఈటె రామచంద్రయ్య, రెడ్డయ్య, సురేష్ రెడ్డి, అబ్దుల్ సుకూర్ తదితరులు పాల్గొన్నారు.

తప్పులులేని ఓటర్ల జాబితా రూపోందించాలి :ఎలక్షన్ డిటి గల్లా రమణ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పోలింగ్ బూత్ స్థాయి సిబ్బంది ఇంటింటా సర్వేచేసి తప్పులులేని ఓటర్ల జాబితా రూపోందించాలని ఎలక్షన్ డిటి గల్లా రమణ అదేశించారు.చిట్వేల్ మండలంలోని బిఎల్ఓ లకు బుధవారం ఉదయం కోడూరు తహశీల్దార్ కార్యాలయం పైన జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా రమణ,ట్రైనర్ ముజీబ్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గాలను అనుసరించి బిఎల్ఓ లు విధులు నిర్వహించాలన్నారు. బిఎల్ఓ లకు కేటాయించిన బూత్ స్థాయిలో ఇంటింటికీ వెళ్లి 18 సంవత్సరాలు నిండిన వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. మృతి చెందిన ఓటర్లను జాబితా నుంచి తొలగించాలన్నారు.డబుల్ ఎంట్రీలను గుర్తించి వాటిని తొలగించాలన్నారు. విధులను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.బిఎల్ఓ లకు శిక్షణ ప్రారంభమైన రెండవ రోజు బుధవారం చిట్వేల్ మండల బిఎల్ఓ లకు శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ రామసుబ్బారెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ లు పెనుగొండ సుబ్బరాయుడు,కిరణ్ కుమార్,బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-జమ్మలమడుగు : కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన 4లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలని పని ప్రదేశాల్లో కార్మికులకు రక్షణ కల్పించాలనిదేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ నాయకులు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి లక్ష్మీనరసమ్మ. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ప్రతాప్ గంగాధర్ తెలిపారు. బుధవారం సమ్మెలో భాగంగా స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కార్యాలయం సిబ్బంది సౌజన్యకి వినతి పత్రం అందజేశారు.సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్లల్లో కార్మిక చట్టాలను నీరుగార్చిందని, సులభతర వాణిజ్యం నెపంతో కార్మికులకు వ్యతిరేకంగా ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికులు బ్రిటిష్ కాలం నాటి చట్టాలు సైతం మార్పులకు చర్యలు ఆచరిస్తున్నరాని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రాంప్రసాద్ అంగన్వాడీ యూనియన్ నాయకులు శివమ్మ, రామలక్ష్మి, బాల సిద్ధమ్మ, అశ్విని, సుభాషిని, లక్ష్మీదేవి, రామాంజనమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దాసు, మురళి, యాకోబ్, శేఖర్, జయపాల్, అవుకు ప్రతాప్, జానయ్య, నాగయ్య, గంగన్న, తిరుపాల్, గురు స్వామి, గ్రేషమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఖత్తర్‌లో ఘనంగా వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ వై.ఎస్ రాజశేఖర రెడ్డి 76వ జయంతి వేడుకలు, ఖత్తర్ దేశంలోని దోహా పట్టణంలో, తాజ్ మహారాజా హెూటల్ వైఎస్ఆర్సిపీ, ఖత్తర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ఖతార్ వైసిపి కన్వీనర్ దొండపాటి శశి కిరణ్, ఆధ్వర్యంలో , రాజశేఖర రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి, ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో, వైఎస్ఆర్సిపీ ఖత్తర్ కమిటీ నాయకులు, ఖతర్ కన్వేనర్ దొండపాటి శశికిరణ్,గల్ఫ్ ప్రతినిధి మండ వర్జిల్బాబు, ఖతర్ కో-కన్వేనర్ లు జాఫర్ హుస్సేన్, ఆరోన్ మనీష్ ఖతార్ ప్రతినిధులు నల్లి నాగేశ్వరరావు,నేతల జయరాజు ఖతర్ సలహా కమిటీ సభ్యులు నేమాని లియోపోల్డ్ కింగ్, గవర్నునింగి కౌన్సిల్ సభ్యులు, తమలపాకుల అరుణ్ కుమార్, హేమంత్ గణేశ్ నరిమ్, కుదిపూడి శివ నారాయణ. ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గెడ్డం చంటి, నల్లి ప్రసాద్, పెదపాటి సుధాకర్ ,దొండపాటి రత్నారావు, ఇతరులు......ఈదా కిషోర్, పరమ జ్యోతి, షేక్ నవాబ్ రషీద్ షాద్, దిలీప్ రాజ్, జనార్ధన్, అబ్దుల్ సలీం, అంజద్ హుస్సేన్, షరీద్ ఖలీల్ ఇతరులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధన కోసం అంగన్వాడి వర్కర్లు ర్యాలీ

విశాలాంధ్ర - రామాపురం : రామాపురం మండలంలోని అంగన్వాడీ వర్కర్లు బుధవారం ర్యాలీ నిర్వహించారు మండలంలోని తాసిల్దార్ కార్యాలయం నుండి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. తమ కోర్కెల సాధన కోసం నినాదాలు చేశారు. ప్రధానంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 25000 ఉండాలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు సిఐటియు జిందాబాద్ తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను ఉద్యోగ హక్కులను కాపాడుకుంటాం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మంగళవారం విద్యుత్ భవన్ ముందు జాక్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు బండి రామలింగారెడ్డి, బర్నబాస్, చెలపతి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా ఒక్కటై సమాజం కోసం, దేశం కోసం, మన హక్కుల కోసం పోరాటం చేయడానికి సమాయత్తమయ్యామన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం కింద పనిగంటలను 8 గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచారు. ఇది కార్మికులపై అదనపు భారం మోపడమే. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మనం డిమాండ్ చేస్తున్నామన్నారు. మల్లికార్జునరెడ్డి, బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఎనర్జీ అసిస్టెంట్లకు నూతన సర్వీసు రూల్స్ రద్దుచేసి పాత ఏపీఎస్ఈబీ సర్వీసు రూల్స్ ఇచ్చి జేఎల్ఎంల నుండి ఏఎల్ఎం ప్రమోషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. నాగశేషారెడ్డి, హర్ష నాయక్, ప్రతాపరెడ్డి రామకృష్ణ, రఫీ, రవిచంద్ర, మురళి, లక్ష్మినారాయన, వేణుగోపాల్, నాగిరెడ్డి, సురేష్, దస్తగిరి, గురుస్వామి అన్ని యూనియన్స్ అసోసియేషన్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి సురేష్ కుమార్

విశాలాంధ్ర - సుండుపల్లె : సుండుపల్లి మండలం ప్రత్యేక అధికారి, సురేష్ కుమార్ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో గల స్టోర్ రూమ్, డార్మిటరీ, టాయిలెట్స్, బాత్రూమ్స్,వంటగది, భోజనశాల,కిచెన్ గార్డెన్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర నాయుడు, మొదలగు వారు పాల్గొన్నారు.

తలుపుల పిహెచ్‌సిలో మాత శిశు సంరక్షణ సేవలు

విశాలాంధ్ర- పీలేరు: ఆరోగ్య పరీక్షలతోనే తల్లి బిడ్డ క్షేమమని అందుకు గర్భిణీలు సూచించిన ఆరోగ్య నియమాలు పాటించాలని డా: చంద్రశేఖర్ తల్లులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం పీహెచ్ సి తలుపులలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభయాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు డాక్టర్ చంద్రశేఖర్ ఆరోగ్య సేవలు సూచనలు తెలిజేశారు. పి హెచ్ సి లో లాబ్ టెక్నీషియన్ కుమార్ సహకారంతో,28 మంది గర్భిణీలకు బ్రెడ్లు పండ్లు పాలు పంపిణీ చేయడమైనది. కార్యక్రమంలో డిప్యూటి హెచ్ ఇఓ కొండయ్య, పర్యవేక్షకులు కృష్ణయ్య, కుసుమ, ల్యాబ్ టెక్నీషియన్ కుమార్, ఏఎన్ఎం ఫామున్ని సా, నాగవేణి, సిహెచ్ఓ కుముదా, ఆశా కార్యకర్తలు గర్భిణీలు పాల్గొన్నారు.

13 వరకు అన్నదాత సుఖీభవ సవరణకు అవకాశం

విశాలాంధ్ర-గాలివీడు: అన్నదాత సుఖీభవ సవరణల కోసం ఈనెల 13 వ తేదీ వరకు గడువు ఉందని లక్కిరెడ్డిపల్లి ఏడీఏ జయరాణి తెలిపారు.బుధవారం మండలపరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఖరీఫ్ గాను ప్రధానమంత్రి ఫసల్ భీమా మరియు వాతావరణ భీమా క్రింద వరి,వేరుశనగ, కంది,టమోటా,అరటి కలిపి ఐదు పంటలకు ఇన్సూరెన్స్ చేసుకోవచ్చన్నారు.ప్రతీ రైతు తమ ఆధార్ కార్డ్ తో రైతుసేవా కేంద్రంలో అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత ఉందా,లేదా అనే విషయం తెలుసుకోవచ్చన్నారు.ఏవైనా సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్నారు.గాలివీడుకు సంభంచి ఇప్పటివరకు 288 రికార్డులను తాసీల్దార్ లాగిన్ కు పంపినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో ఏఓ గౌతమి,ఏఈఓ మణి, విఏఏ మహమ్మద్ అలీ,విహెచ్ఏ శివ లలిత పాల్గొన్నారు.

బ్యాంకింగ్ రంగంలో యువతకు విస్తృత అవకాశాలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : బ్యాంకింగ్ రంగంలో ప్రభుత్వ ఉద్యోగంతో కెరీర్‌ను ప్రారంభించాలనుకునే యువతకు పిఓ పోస్టులు అద్భుత అవకాశాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) వచ్చిందని రీజినల్ మేనేజర్ నుతన్ కుమార్ అన్నారు. యోగి వేమన యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ శాఖ విభాగాధిపతి డాక్టర్ పి.సరిత, వైవీయూ ఎస్బిఐ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో ఎంబీఏ విద్యార్థులకు పిఓ ఉద్యోగ నియామకాలపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ నూతన్ కుమార్ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి లేదా ఫైనల్ ఇయర్‌లో ఉన్న యువత ఎస్బిఐ పిఓ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. బ్యాంక్ అధికారులు విశ్వవిద్యాలయానికి వచ్చి ఎంబీఏ విద్యార్థులకు బ్యాంకు ఉద్యోగాల పై అవగాహన కల్పించినందుకు ఎంబీఏ శాఖ విభాగాధిపతి డాక్టర్ పి సరిత కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.ఎస్బిఐ వైవీయూ బ్రాంచీ మేనేజర్ కె.శ్వేత, ఎస్ఎంబి బ్రాంచీ నుంచి ముకుంద్, ఆర్బిఓ, కడప నుంచి పి.నాగేంద్ర లైవ్ ఉదాహరణలతో విద్యార్థుల్లో ప్రేరణ నింపారు ఈ కార్యక్రమంలో ఎంబిఏ ఫ్యాకల్టీ సభ్యులు , విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సమావేశం విజయవంతం చేయాలి

అదనపు ప్రాజెక్టు అధికారి నిత్యానంద రాజు

విశాలాంధ్ర -అట్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మెగా పేరెంట్స్ మీటింగ్ విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ప్రతి ఒక్క అధికారి సహకరించాలని అదనపు ప్రాజెక్టు అధికారి నిత్యానంద రాజు తెలిపారు. బుధవారము మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,కేజీబీ పాఠశాలలను ఆకస్మితముగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరగబోయే మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ప్రభుత్వం అందించిన దుస్తులను ఉపయోగించుకోవాలన్నారు .అలాగే నాటిన ప్రతి మొక్కను చూడాలని సూచించారు. ఎక్కడా కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు విశ్వనాధ రెడ్డి , ఖాదరవల్లి ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వైయస్సార్సీపి నాయకులు బూతులతో రెచ్చిపోతున్నారు

విశాలాంధ్ర-మదనపల్లె: వైయస్సార్సీపి నాయకుల బూతులతో రెచ్చిపోవడం, మహిళలను కించపరచడంతో దేశమంతా ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు అంటే అసహ్యించుకునే స్థాయికి తీసుకెళ్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ అన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా మదనపల్లె జనసేన పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు దేశమంతా అసహ్యించుకునే స్థాయికి వైఎస్ఆర్సిపి నాయకులు దిగజార్చుతున్నారన్నారు. మహిళలను కించపరుస్తూ వైఎస్ఆర్సిపి నాయకుల కామెంట్స్ చూస్తే సిగ్గేస్తుందని, గతంలో చంద్రబాబు నాయుడు గారు పవన్ కళ్యాణ్ సతీమణి గురించి ఎంత దారుణంగా మాట్లాడారని, గత ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన బుద్ధి తెచ్చుకోకుండా ప్రతినిత్యం ప్రెస్ మీట్ లు పెట్టడం మైకు దొరకగానే బూతులతో రెచ్చిపోవడం మహిళలపై జిగుప్సాకరమైన వ్యాఖ్యలు చేయడం మహిళల వ్యక్తిత్వాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం ఇదే ముఖ్య పనిగా పెట్టుకుని వైఎస్ఆర్సిపి నాయకులు ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా వైసీపీ మీ రౌడీ రాజకీయాన్ని మీ ఫ్యాక్షనిజం రాజకీయాన్ని ఆపకపోతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంటే దేశం మొత్తం చిన్న చూపు చూసే విధంగా మీ ప్రవర్తన నీ మాటలు ఉన్నాయని, ఇలాగే కొనసాగితే ప్రజలే మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గర పడుతున్నాయి తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చిత్తూరు జిల్లా లీగల్సేల్ ప్రెసిడెంట్ అమర్ నారాయణ ,జనసేన పార్టీ సీనియర్ నాయకులు సద్దికూటి హరినాథ్, రమణ, రెడ్డి ప్రసాద్, లక్ష్మీపతి, సాంబశివ, పవన్ కుమార్, వీర మహిళ నాయకురాలు శోభా ,సునీత ,మాలతి, రమేష్ ,జయశ్రీ ,జనసేన పార్టీ యువ నాయకులు దామోదర్ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తిరుమల ట్రస్ట్ వారి సహకారంతో విద్యాసామాగ్రి వితరణ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణంలోని సురేంద్ర నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తిరుమల ట్రస్ట్ బెంగళూరు వారి సహకారంతో బుధవారం ఎఫ్ఆర్ఓ కే,యం, నయమ్ అలీ, డిఆర్ఓ శేషయ్య, ఎఫ్ఎస్ఓ ఖాజావలి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె,వి సుబ్బారావు ఆవోపా సెక్రెటరీ నాగేశ్వరరావు, తుమ్మలపెంట సురేష్ బాబు, లచేతుల మీదుగా పలువురికి విద్యాసామాగ్రి అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ కే,యం నయమ్ అలీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండి కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు, అప్పుడే పాఠశాలకు, గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిన వారవుతారన్నారు, తాము కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ఈ స్థాయికి రావడం జరిగిందన్నారు, ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు మొక్కలు నాటి వాటిని పరిరక్షించే విధంగా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎఫ్ఆర్ఓ, డిఆర్ఓ శేషయ్య, కు పాఠశాల పీ, యస్ హెచ్ఎం సుబ్బరాజ, హైమావతి, రూత్ హెప్సిబా, నందకిషోర్ రెడ్డి పలువురు శాలువాక వారిని సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది షాజహాన్, మున్న తోపాటు పలువురు పాల్గొన్నారు

ఏఐటియుసి ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : రాష్ట్ర పిలుపుమేరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నందు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అనే నినాదాలతో అర్థ నగ్నంగా మోకాళ్లపై నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ మాట్లాడుతూ కార్మికుల నాలుగు లేబర్ కోడుల రద్దు చేయాలని. సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కనీస వేతనం 26,000. ఇవ్వాలని.అసంఘటిత కార్మికులైన ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనపంచాయతీ వర్కర్లు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనము ఇవ్వడంలో పూర్తిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన మండిపడ్డాడు. విద్యుత్తు కార్మికుల సవరణ పేరుతో కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం భవన నిర్మాణ కార్మికుల సమక్షేమ బోర్డు నుండి నిధులను తిరిగి జమ చేయకపోవడం దారుణం. అనివారన్నారు నాలుగు లేబరు కోడులను తీసుకొచ్చి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడడం సరైన పద్ధతి కాదని మోకాళ్లపై నిరసన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండ ల కార్యదర్శిసఫా, అధ్యక్షులుపీరయ్య, కేశవ, నాగేష్, వంశి,నరసింహులు, వెంకటేశ్వర్లు, చంద్ర, రామసుబ్బయ్య, శ్రీనివాసులు, ఓబులేసు విశ్వా సమ్మబాలమ్మ, జ్యోతి, ఆటో, హమాలితోపుడుబండ్లు, ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజనం తదితరులు భారి ఎత్తున పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఏఐటీయూసీ తదితర కార్మిక సంఘాలు పట్టణంలో చేపట్టిన జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేశాయని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు అన్నారు. బుధవారం నాడు ఏఐటీయూసీ అనుబంధ రంగాలైన బ్యాంకింగ్, మున్సిపల్, సివిల్ సప్లై హమాలి, ఆటో, అంగన్వాడీలు, భవణ నిర్మాణ కార్మికులు తదితర సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ రోడ్డు మీదుగా మార్కెట్ యార్డ్ వరకు కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని, కనీస వేతనాలు రూ.26వేలు ఉండాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానం రద్దు చేయాలని భారీ ర్యాలీని చేపట్టారు. ఈ సంధర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు మాట్లాడుతూ కేంద్రంలోని మోడి సర్కార్ పరిశ్రమల్లో 10గంటల విధానాన్ని తీసుకొచ్చి కార్మిక ద్రోహిగా చరిత్రకెక్కారన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య మాట్లాడుతూ ఎయిర్ లైన్స్, విద్యుత్ రైల్వేలు, రోడ్డు ట్రాన్స్‌పోర్ట్, ఓడరేవులు, గనులు అన్నింటిని కేంద్ర ప్రభుత్వం అంబానీ ఆదానీలకు అప్పజెప్పి వారి ఆర్థిక అభివృద్ధి సామాన్యుల జీవన ప్రమాణాల పెరుగుదల అంటూ పచ్చి అపద్ధాలు ఆడుతున్నారన్నారు. అడవుల్లోని అటవీ సంపదను ఖనిజాలను కార్పొరేట్ శక్తులకు గుండుగుత్తగా అప్పజెప్పను ఆపరేషన్ కగార్ పేరుతో అక్కడ నివసిస్తున్న ఆదివాసీలను నక్సలైట్లను అత్యంత కిరాతకంగా ప్రభుత్వం పోలీసులచే హత్యగావించేస్తుందన్నారు. యావత్ భారతీయ సమాజం ఈసరైనటువంటి విధానాలు కాదని కేంద్ర ప్రభుత్వానికి నిరసనల ద్వారా తెలియజేస్తుంటే వాటిని మోడి సర్కార్ పట్టించుకున్న పాపాన పోలేదని కార్పొరేట్లే బిజేపికి ముఖ్యమైందని అన్నారు. ఈ విధానాలు విడనాడకపోతే భవిష్యత్తు మరో కార్మిక స్వాతంత్ర్య పోరాటం నిర్వహిస్తారని ఆయన హెచ్చరించారు. ఏఐబీఏ పట్టణ కార్యదర్శి గంగా సుధాకర్ మాట్లాడుతూ దేశానికి వెన్నెముక లాంటి ప్రభుత్వ బ్యాంకులను, ఇన్సూరెన్స్ కంపెనీలను దివాలా తీయించే విధానాలకు మోడి సర్కార్ స్వస్తి పలకాలని ఆయన అన్నారు. కాంగ్రేస్ పార్టీ నాయకులు నజీర్, ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి సలీంలు మాట్లాడుతూ దేశంలో ప్రజలకు సేవ చేయాలని, ప్రజలు ప్రజాస్వామ్యంగా ఓట్లేసి ఎన్నుకుంటే పాలకులు మాత్రం గద్దెనెక్కుతూనే దేశ సంపదనంతా కార్పొరేట్లకు పంపి పెట్టడానికి సిద్ధపడ్డారన్నారు. ఈ దశలో దేశ ఆర్థిక వ్యవస్థను కార్పొరేట్ శక్తుల నుండి కాపాడుకోను కేంద్రంలో 13కేంద్ర కార్మిక సంఘాలు నేటి సార్వత్రిక సమెఝ్మను జయప్రదం చేశాయని అందుకు ఉద్యోగ, కార్మికులకు అభినందనలు తెలిపారు. ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు ఎన్.చైతన్య అధ్యక్షతన సాగిన ఈ ర్యాలీలో ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శ్రీను, వై.హరి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి మధు, ఆఫీస్ బేరర్స్ నాగరాజు, రాజేష్, సురేష్, నిర్మల, జ్యోతి ప్రమీళమ్మ, వెంకటలక్షుమ్మ, సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి గురువయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు కుర్ర శ్రీవాణీ, భవణ నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి యోసోబు, శ్రీనివాసులు రెడ్డి, రమేష్ రెడ్డి, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి పీటర్, ఏఐవైఎఫ్ పట్టణ కన్వీనర్ దస్తగిరి పాల్గొన్నారు.

ప్రభుత్వ పనితీరు ను అభినందిస్తున్న ప్రజలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కూటమి ప్రభుత్వ పనితీరును ప్రజలు అభినందిస్తున్నారని తెలుగుదేశం పార్టీ కడప నగర అధ్యక్షులుసానపు రెడ్డి శివకొండ రెడ్డిఅన్నారు. బుధవారం కడప నగరంలోని 32 వ డివిజన్ లో సూపరి పాలనలో మొదటి అడుగు కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.సంవత్సర కాలముగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి చేపట్టిన పనులను అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, మునుముందు చేపట్టబోయే కార్యక్రమం గురించిప్రజలు కు వివరించి. ప్రజలను ప్రభుత్వ తీరుఎలా ఉందని అని అడిగి తెలుసుకోవడమైనదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో. టీడీపీ రాష్ట్రవాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి.సానపు రెడ్డి రవి శంకర్ రెడ్డి, నక్కశివరాం, ప్రేమకుమార్, 32వ డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన అధ్యాపకు మాదాసు మురళీ అభినందనలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గణిత శాస్త్రం విభాగంలో గొంగిలి రెడ్డి సుదర్శన్ రెడ్డి, క్రీడా వ్యాయామ విభాగంలో నంద్యాల రఘునాధ రెడ్డిలకు రాయలసీమ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన సంధర్భంగా జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ దుశ్శాలువతో సన్మానించి మెమొంటోను అందజేసి అభినందించారు. భవిష్యత్తులో వీరు అత్యున్నత శిఖరాలు చేరుకొని మరిన్ని సత్కారాలు పొందాలని, ఇంకా మరిన్ని గౌరవప్రదమైన మన్ననలు పొంది ప్రొద్దుటూరుకు మరింత మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విధ్యార్ధులకు కూడ మంచి భవిష్యత్తు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, నాగరాజు, భాస్కర్, దేవానంద్, హరినాధ్, లక్ష్మిరెడ్డి, బిసి నాయకులు కృష్ణయ్య యాదవ్, శ్రీనివాసులు అభినందించారు.

కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలు రద్దు చేయాలి

విశాలాంధ్ర-కొండాపురం: దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో భాగంగా కొండాపురంలో ఏఐటీయూసీ, సీఐటీయూల ఆధ్వర్యంలో దాని అనుబంధ సంఘ కార్మిక సంఘాలతో నిరసన చేపట్టారు. ఇందులో భాగంగా మెయిన్ బజార్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు పెద్దఎత్తున ర్యాలీ చేపట్టి అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సుప్రింకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులకు నష్టం చేకూర్చే నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మనోహర్ బాబు, వెంకటరమణ, సుబ్బారావు, ప్రసాద్, తారాదేవి, జ్యోతి, పద్మావతి, శివపార్వతి, వరలక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీజేపి నూతన రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన జిల్లా సెక్రటరీ అరకటవేముల హరి నారాయణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా పదవి బాధ్యతలు చేపట్టిన మాధవ్‌ను బీజేపీ కార్యాలయం విజయవాడలో కడప జిల్లా సెక్రటరీ అరకటవేముల హరినారాయణ కలిశారు. అనంతరం ఆయనకు ప్రొద్దుటూరు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఫోటోలు ఆయనకు ఇచ్చి అమ్మవారి ఆశీస్సులతో బీజేపీ రాష్ట్రంలో వేగవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నూతన అధ్యక్షుడు మాధవ్ ఆధ్వర్యంలో బీజేపి గొప్పగా అభివృద్ధి చెందాలని తెలిపారు. మాధవ్ గతంలో బీజేపి తరపున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పనిచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫైడ్ డైరెక్టర్ శశిభూషన్ రెడ్డి, భాను ప్రకాష్, ప్రొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్ పాల్గొన్నారు.

తహశీల్దార్ కు రైతు ఫిర్యాదు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం ఉల్లగట్టుపోడు గ్రామపంచాయితీ పరిధిలో తప్పుడు సర్వే నెంబర్ సృష్టించి తన భూమిలో అక్రమంగా దౌర్జన్యంగా రోడ్డు వేశారని రైతు చింతారెడ్డి నరసింహారెడ్డి కోడూరు తహశీల్దార్ అమర్ నాథ్ కు పిర్యాదు చేశారు.సుమారు కిలోమీటర్ల మేర 60 శెంట్లు భూమి ఆక్రమించి ఉత్తరం దక్షిణం వైపు మట్టిరోడ్డు వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 621 సర్వే నెంబర్ లో దారి లేకున్నా తప్పుడు సర్వే నెంబర్ సృష్టించి మట్టిరోడ్డు వేశారని రైతు పేర్కొన్నారు.ఈ ప్రాంతంలోని భూములన్నింటికీ దారి సౌకర్యం ఉన్నా అనవసరంగా తన భూమిలో అక్రమంగా దౌర్జన్యంగా మట్టిరోడ్డు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు.నరసింహారెడ్డి ఫిర్యాదు కు స్పందించిన తహశీల్దార్ క్షేత్రస్థాయిలో వివాదాస్పద భూమిని సమగ్రంగా పరిశీలించి నివేదికను సిద్ధం చేయాలని సర్వేర్ ను ఆదేశించారు.అయినా తహశీల్దార్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ సర్వేయర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతు నరసింహారెడ్డి తెలిపారు. తనకు న్యాయం జరక్క పోతే పక్కా ఆధారాలతో జిల్లా కలెక్టర్ కు, జాయింట్ కలెక్టర్ కు,కోర్టు జడ్జికి,పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ కు,ఎస్ఐ కు ఫిర్యాదు చేస్తానని రైతు నరసింహారెడ్డి తెలిపారు.భూమి విషయంలో తనకు అన్యాయం చేసిన వారిని వదలిపెట్టను న్యాయం జరిగే వరకూ పోరాడాతానన్నారు.

లేబర్ కోడ్లను పాత పద్దతిలో కొనసాగించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: లేబర్ కోడ్లను పాత పద్ధతిలో కొనసాగించాలని, సుప్రింకోర్టు ఆర్డర్ ప్రకారం రూ.26వేలు వేతనాలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం క్యాబినేట్లో తీర్మాణం చేసిన 10గంటల పనిని రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక విజయ్‌కుమార్ సర్కిల్ నుంచి పుట్టపర్తి సర్కిల్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వి.అన్వేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కొర్రపాటి సత్యనారాయణ, సీఐటీయూ పట్టణ కార్యదర్శి బిర్రు విజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ దేశంలో బీజేపి మూడవసారి అధికారంలోకి వచ్చి కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని దీనికి నిరసనగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు రొడ్డెక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితి. రాష్ట్రంలో ఉన్నటువంటి అధికార టిడిపి మరియు వైసీపీ, జనసేన ఈ మూడు పార్టీలు బిజెపి కార్మికులకు వ్యతిరేకంగా ఏ బిల్లు పార్లమెంట్‌లో పెట్టిన దానికి ముందుగా మద్దతిచ్చేది మన రాష్ట్రంలో ఉన్నటువంటి పార్టీలే బీజేపికి మద్దతు తెలపడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్, అధ్యక్షులు చంటి, కోశాధికారి రాఘవ, గురమ్మ, అన్నపూర్ణ, సీతమ్మ, ప్రమీళమ్మ, రమాదేవి, పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ నాయకులు గురుమూర్తి, శ్రీను, పశువైద్య కళాశాల యూనియన్ కార్యదర్శి సుబ్బారావు, రమణ, ఓబులేసు, డివైఎఫ్ఐ అధ్యక్షుడు మేరి బాబు, అంగన్వాడి యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి, సునీత, గీత, సువార్త నాగలక్ష్మి, మెడికల్ రెప్స్ యూనియన్ నాయకులు నరసింహారెడ్డి, కార్యదర్శి రామలింగారెడ్డి, ఇంజనీరింగ్ సెక్షన్ కార్యదర్శి గంగాధర్ రెడ్డి, బాలాజీ, పద్మ, గవర్నమెంట్ హాస్పిటల్ యూనియన్ నాయకులు రత్నమ్మ, కళావతి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై శ్రీ సౌమ్యనాథ స్వామి

విశాలాంధ్ర - నందలూరు: సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు బుధవారం రాత్రి సౌమ్యనాథ స్వామి శ్రీ మహా విష్ణువు అలంకారంలో గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక అలంకరణలో శ్రీవారు గరుడవాహనంపై గ్రామోత్సవానికి బయలుదేరిన సౌమ్యనాధుడు ఆలయ ప్రాకారంలో ప్రదక్షణగా వెళ్లి అనంతరం దిగువ వీధి, పేటగడ్డ ,బస్టాండ్ మీదుగా అరవపల్లి వరకు సాగింది. అరవపల్లి లో శ్రీ ముత్తు మారెమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన విడిధిలో ఉదయదారులు కుర్ర మణి యాదవ్, ప్రభావతి దంపతులను మంగళవాయిద్యాలతో ఆహ్వానించి పూజలు జరిపించారు. అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అనంతరం అరవపల్లి లోని రైల్వే కాలనీ, మరికొన్ని వీధుల్లో గ్రామోత్సవం గా వెళ్ళి నందలూరు బ్రాహ్మణ వీధికి చేరుకున్నారు. బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రత్యేకమైన గరుడసేవ తిలకించేందుకు విశేష సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఉదయం పుష్పాలంకరణ ప్రియుడైన శ్రీ సౌమ్యనాథ స్వామి మోహిని అలంకారంలో శేషవాహనంపై మాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాలలో నేడు బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏడవ రోజు గురువారం ఉదయం శ్రీ సౌమ్యనాథ స్వామి ఉదయం సూర్యప్రభ, రాత్రికి చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు.

బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో రాస్తారోకో

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దేశవ్యాప్తంగా 11కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ప్రొద్దుటూరులో భారత బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటి, ఏఐటీయూసీ మరియు మిగిలిన సంఘాలతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ బ్యాంకులు మరియు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో 100శాతం ఎఫ్‌డీఏలను వ్యతిరేకిస్తూ భారీ ఎత్తున రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రామయ్య, ప్రవీణ్‌కుమార్, సుధాకర్, పవన్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీర్ల మహోత్సవం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ముస్లిం సోదరులకు అత్యంత ప్రీతికరమైన పీర్ల మహోత్సవ పండుగను ఘనంగా నిర్వహించారు. బుధవారం పోరుమామిళ్లలో ఉద్దికట్ట దర్గాకు సంబంధించిన ముస్లిం సోదరులు మరియు తురక కోటలోని ముస్లిం సోదరులు పీర్ల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉద్దికట్ట మరియు తురకోట దర్గాలో వెలిసిన పీర్ల దేవుళ్లను ముస్తాబుకు అలంకరించి పోరుమామిళ్లలోని పురవీధులలో దేవతామూర్తులను ఊరేగింపుగా ఈఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయక సంఘటనలు జరగకుండా పోరుమామిళ్ల సిఐ డి శ్రీనివాసులు, ఎస్సై కొండారెడ్డి, కలసపాడు ఎస్సైతిమోతి పర్యవేక్షణలో పోలీసులతోగట్టి బందోబస్తు నిర్వహించారు.

కష్టపడ్డ వారికే పార్టీలో గుర్తింపు

విశాలాంధ్ర- రామసముద్రం: తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారికే పార్టీలో గుర్తింపు ఉంటుందని సంస్థగత ఎన్నికల పరిశీలకులు శ్రీనివాసులు నాయుడు తెలిపారు బుధవారం మండలంలోని చెంబకూరు గ్రామంలో పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పదవులు కానీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు గా కానీ కష్టపడ్డ వారికి తప్పనిసరిగా పార్టీ గుర్తిస్తుందని చెప్పారు చెంబకూరు పంచాయతీ అధ్యక్షుడుగా టేకుపల్లి రామ్మూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ తిప్పన్న కృష్ణంరాజు యాదవ్ చలపతి నాయుడు శివారెడ్డి స్థానికము రాజేష్ శివశంకర్ రంగాని వెంకటేష్ వికాస్ రెడ్డప్ప నాయుడు వెంకటరమణ ఇలియాజ్ భాష కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - పీలేరు : మంచాలమంద గ్రామం కెవి పల్లి మండలం అన్నమయ్య జిల్లా నందు బుధవారం కౌన్సిల్ ఫర్ రూరల్ ఎంలైట్మెంట్ (సిఆర్ఈ) సంస్థ మరియు అజీమ్ ప్రేమ్జి (ఏపిఎఫ్) వారి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.వి పల్లి వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి మాధవి గారు మాట్లాడుతూ రైతులు అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నది వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై అడుగులు వేయాలని దీని ద్వారా అదనపు ఆదాయం కూడా చేకూరుతుందని వ్యయం తగ్గుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఆయన శ్రీ ప్రహల్లాద సార్ గారు మాట్లాడుతూ ఏపిఎఫ్ వారి ప్రకృతి వ్యవసాయ ప్రోగ్రామ్ ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలి అదేవిధంగా అందులో ఏ ఏ కార్యక్రమాలు ఉంటాయి ఏ విధమైనటువంటి కార్యక్రమాలను చేపట్టాలి అనే అంశాలను వివరించారు అలాగే అగ్రనమిస్తే సిసుధాకర్ మాట్లాడుతూ ఇప్పటివరకు వడ్ల కుంట గ్రామంలో ఏ ఏ కార్యక్రమాలను చేపట్టమనే ప్రగతి నివేదికను వివరించారు అదేవిధంగా ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు మహిళ రైతులు రైతులు పాల్గొన్నారు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర- రామసముద్రం : సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మండలంలోని అంగన్వాడీ ఆశా కార్యకర్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు చేయాలని అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా కనీసం వేతనం 26000 ఇవ్వాలని పేర్కొన్నారు అంగన్వాడీలకు పని భారం తగ్గించి రాజకీయ వేధింపులు అరికట్టాలన్నారు అలాగే ప్రభుత్వం అందించే తల్లికి వందనం వర్తింపజేయాలని పేర్కొన్నారు

మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలి

మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-మదనపల్లె:అప్కాస్ స్థానంలో ప్రైవేట్ ఏజెన్సీలకు అధికారాలు ఇవ్వాలనే ప్రతిపాధనలు ఉపసంహరించి మున్సిపల్, పారిశుధ్య ఇంజినీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని వయో పరిమితి 62 ఏళ్ళకు పెంచాలని ,మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి.కనీస వేతనం 26వేలు అమలు చేయాలని ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి తిరుమల డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం మదనపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ దగ్గర నుంచి ర్యాలీగా బయలుదేరి పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు సిపిఐ కార్యవర్గ సభ్యులు తోపు కృష్ణప్ప సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి ఏ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్‌ను రెగ్యులరైజ్ చేసి, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చే ఏడాది అవుతున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం అలసత్వం తగదన్నారు.ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ ముభారక్, మదనపల్లి మున్సిపాలిటీ కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలు చలపతి నాయుడు,దేవ. ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల మాట్లాడుతూ మదనపల్లి మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న డైలీ వేజెస్ కార్మికులకువేతనాలు చెల్లించాలని కోరారు. మదనపల్లి మున్సిపాలిటీలో పెరుగు తున్న జనాభాకు అనుగుణంగా అదనపు పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు ఇంద్రాణి రాధమ్మ జానకి,సాంబశివ నాయక్, చంద్ర శ్రీనివాసులు, మల్లికార్జున, సి.నాగరాజా, భాగ్యలక్ష్మి, మల్లికార్జున ,మల్లి ఉమార, వెంకటరమణ,కదిరప్ప,ఓ.నరసింహులు, నారాయణ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు మానుకోవాలి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తులసిరెడ్డి హెచ్చరిక

విశాలాంధ్ర-వేంపల్లి: కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు మానుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి హెచ్చరించారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వేంపల్లిలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు కర్షకులు సమాజానికి వెన్నెముక లాంటి వారన్నారు. వంటి వారి శ్రమను దోచుకోవడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను విడనాడాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ సిపిఐ నాయకులు ఆంజనేయులు, వాదుల్లా, బాలాజీ, బుజ్జి, ప్రసాద్, చిన్న, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి ఉత్తన్న నాగరాజు భాష చిన్న ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీ సౌమ్యనాథ స్వామిని దర్శించుకున్న ఎంపీ మేడా, ఎమ్మెల్యే అకేపాటి

విశాలాంధ్ర -నందలూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రాజ్యసభ సభ్యులు (ఎంపీ) మేడా రఘునాథరెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి లు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్,మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా ఖాన్, సౌమ్యనాథ స్వామి ఆలయ మాజీ చైర్మన్ అరిగేల సౌమిత్రి, మహిళా మండలి అధ్యక్షురాలు పల్లె మాధవి, వైఎస్ఆర్సిపి నాయకులు గడికోట సుబ్బారెడ్డి, మోహన్ రెడ్డి, గీతాల నరసింహా రెడ్డి, నడివీధి సుధాకర్, తుమ్మల శ్రీధర్ గౌడ్,సోమిశెట్టి ప్రభాకర్, పుణగాని గుణ, భాస్కర్ యాదవ్, మోదుగుల చంద్ర, షావల్లి, అజీజ్, ఆనాల మధు యాదవ్, షేక్ మహమ్మద్ అలీ, విజేయుడు, నాగసుబ్బయ్య, అరిగే నాని, చింతకాయల యల్లయ్య, గంగి నాయుడు, కాకి చంద్ర మోహన్, ఎముక దుర్గయ్య, సుధాకర్, శంకర, కడప హరి, రాజశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహబూబ్ బాషా, బ్యాంకు నారాయణ, మోడపోతుల సుధాకర్, పనతల గంగయ్య, దేవి, వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

పేరెంట్స్ మీటింగ్ ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-సుండుపల్లె:ప్రభుత్వ బడుల బలోపేతం, విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నిర్వహిస్తున్న తల్లిదండ్రుల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర నాయక్ తెలిపారు. బుధవారం ఇంటింటికి వెళ్లి విద్యార్థులు తల్లిదండ్రులకు ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో జికె రాచ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సయ్యద్ మహబూబ్ జాన్ పాల్గొన్నారు.

నేషనల్ డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ వర్క్ షాప్ సదస్సుకు జిల్లా కలెక్టర్

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : న్యూఢిల్లీలో మంగళవారం ఒక రోజు జరిగిన నేషనల్ డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ వర్క్ షాప్ సదస్సు కు.. వైఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌ. కేంద్ర గనులు మరియు పర్యాటక శాఖ మంత్రిని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కలిశారు.ఈ నేపథ్యంలో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ కార్యకలాపాలు, జిల్లాలోని అభివృద్ధి పనులు గురించి ఆయనకు వివరించారు. అలాగే గండికోట ప్రాజెక్టులో జరుగుతున్న పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి గురించి మంత్రికి తెలియజేశారు.

గర్భిణీ స్త్రీలకు అన్నదానం..బి. మఠం ఆలయ యాజమాన్యం

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రతి నెలా 9వ తేదీన జరిగే పీఎం యస్ యం ఏ, ద్వారా గర్భిణీ స్త్రీలకు పరీక్షలు చేసే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు బ్రహ్మంగారిమఠం ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ గర్భిణీ స్త్రీలకు బ్రహ్మంగారి ఆలయం తరఫున భోజనము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు బ్రహ్మంగారి మఠం తరపున అన్నదానం చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు.ప్రతి నెల 9న పిఎంఎస్ఎంఏ ప్రోగ్రాంలో పాల్గొనే గర్భిణీ స్త్రీలు అందరికీ అన్నదానం చేస్తామని వాగ్దానం చేశారు.వైద్య అధికారి సంపత్ కుమార్ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పెద్దలకి కృతజ్ఞతలు తెలిపారు.

మేలో పోటు.. జూన్, జూలైలో లోటు.!

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వ్యవసాయానికి జీవనాధారమైన నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది ముందస్తుగా పలకరించాయి. చాలా ఏళ్ల తర్వాత మే నెల చివరి వారంలో నిప్పులు కురిసే మండు వేసవిలో వానలు దంచి కొట్టాయి. సాధారణం కంటే అధికముగా కురిశాయి. ఖరీఫ్‌కు కలిసి వచ్చే పరిస్థితులు కనిపించాయి. జూన్, జూలైలో ఇప్పటివరకు మాత్రం సాధారణ వర్షపాతంతో పోలిస్తే లోటు నమోదయింది. దీంతో పొలం పనుల జోరు తగ్గింది. తొలుత కురిసిన వర్షాలతో కాస్త కలిసొస్తుందని రైతులు భావించారు. మే నెలలో సాధారణ వర్షపాతం 29 మిల్లీమీటర్లు కాగా 105.7 మిల్లీమీటర్లు కురిసింది. అలాగే జూన్ మాసంలో67 మిల్లీమీటర్లకు 36.4 జూలై మాసంలో సాధారణ వర్షపాతం 96 మిల్లీమీటర్లు కాగా ఇప్పటివరకు 0.8 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు అధికారుల గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

సుపరిపాలనకు తొలి అడుగు-ఇంటింటికి టీడీపీ

విశాలాంధ్ర-రామాపురం:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు, రామాపురం మండలం నీలకంతరావుపేట. కుమ్మరపల్లి పంచాయతీ లోని కొమ్మరపల్లి గ్రామంలో ప్రదీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అలాగే నీలకంతరావుపేట బూతు నెంబర్ 40,41 యూనిట్ ఇంచార్జ మహబూబ్ బాషా,భూత్ ఇన్చార్జులు గ్రామ నాయకులు, పెంచల్ రెడ్డి ,కృష్ణయ్య, పాపన్న, నజీరుద్దీన్, వెంకటరమణ ,శివయ్య రామకృష్ణ ,రాజా, బసయ్య, మరియు కార్యకర్తలు పర్యటించారు. అలాగే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను,చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, ఏడాదికాలంగా నెరవేర్చిన హామీలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామకార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల పోరాట ఫలితం

ఆర్ట్ అండ్ డిజైన్ సెట్ నోటిఫికేషన్ విడుదల

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కడప రూరల్ :ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం రిలే దీక్షకు కూర్చున్నారు టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి మద్దతు తెలుపుతూ ప్రభుత్వం దృష్టికి మీ సమస్యను తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.విద్యార్థులు సమస్యలు తెలుసుకున్నారు. 8 రోజులు ఆందోళన చేస్తున్న క్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉన్నత విద్యా మండలి, ఆర్ట్ అండ్ డిజైన్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. విద్యార్థుల పోరాట ఫలితమేనని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి.వలరాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారా లోకేష్ కృతజ్ఞతలు తెలుపుతూ అయితే, 2020 సంవత్సరం వైసీపీ ప్రభుత్వం డాక్టర్ వైయస్సార్ ఫైన్ ఆర్ట్స్ అండ్ ఆర్కిటెక్ యూనివర్సిటీని 13 స్పెషలైజ్డ్ డిపార్ట్మెంటులతో ఏర్పాటు చేసింది. అయితే యోగి వేమన విశ్వవిద్యాలయం సమీపంలో ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ విశ్వవిద్యాలయ శాశ్వత భవనాల కోసం గత ప్రభుత్వం 110 ఎకరాల భూమిని కేటాయించి 350 కోట్ల రూపాయలు సిద్ధం చేసింది కానీ పురోగతి లేదు. ఇప్పటికీ అద్దె భవనాల్లోనే నెలకి 20 లక్షలు డబ్బులు చెల్లిస్తూ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల భవనాల్లో తాత్కాలికంగా విశ్వవిద్యాలయాన్ని నడుపుతున్నారు. కాని రెగ్యులర్ వీసీని కానీ సిబ్బందిని కానీ నియమించడంలో జాప్యం జరుగుతున్నది. ప్రధానంగా సీఓఏ కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్ నుండి పర్మిషన్ లేకుండా, 2020, సంవత్సరం 67 మంది విద్యార్థులను, 2021, సంవత్సరం 6 విద్యార్థులను, 2022, సంవత్సరం 15 విద్యార్థులను తీసుకోవడం జరిగింది. ప్రస్తుతానికి 67 మంది 5 సంవత్సరాల విద్యార్థుల కోర్సు పూర్తికానున్నది. కానీ సిఓఏ నుండి ఇంకా అనుమతి లభించక పోవడంతో విద్యార్థులు తమ డిగ్రీ ఎందుకు పనికిరాదని పోరాటానికి సన్నద్ధమయ్యారు.రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తేజ, అరుణ్, సాయి కృష్ణ, జగదీశ్, వీరంజీ, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర కడప, అన్నమయ్య జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో
పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
కమలాపురం, జమ్మలమడుగు, ఒంటిమిట్ట, దువ్వూరు, వి.యన్.పల్లి, వల్లూరు,
చక్రాయపేట, సిద్ధవటం, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, గోపవరం,
బి.కోడూరు, సి.కె.దిన్నె, కాశినాయన, చిట్వేల్, పుల్లంపేట, చిన్నమండ్యం, కె.వి.పల్లి,
కలకడ, కురబలకోట, ములకలచెరువు, పి.టి.యం,
తంబళ్లపల్లి, నిమ్మనపల్లి, పెనగలూరు, ఓబులవారిపల్లి
వివరాలకు: 99855 89444